



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 18, మార్చి 2026


## పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు
# మంత్రి తుమ్మల ఆదేశం

- పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం
- పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన
- తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి
- రెవెన్యూఉఫారెస్ట్ మరియు ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలు
- యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి



2 లో..



**ఖమ్మం, సూర్య బ్యూరో :** పెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వేటగాళ్లపై అటవీ అధికారుల
# మెరుపు దాడి

**అదుపులో ఒక వేటగాడు, మరికొందరు పరార్**





2 లో..

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**అడవి పంది వేటాడిన వేటగాళ్లపై అటవీశాఖ అధికారులు స్ట్రైకింగ్ ఫోర్స్ తో మెరుపు దాడి చేసి ఒక వేటగాడిని అడవి పంది మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. తల్లాడ ఎఫ్ఆర్ఓ ఉమా తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ రేంజ్ పెనుబల్లి మండలంలోని తాళ్లపెంట బిట్ పరిధిలో మంగళవారం కొందరు వేటగాళ్లు అడవి పందిని వేటాడారన్న సమాచారం అందుకున్నారు. తల్లాడ ఎఫ్ఆర్ఓ ఉమా వెంటనే తన సిబ్బందితో తాళ్లపెంట శివారులో చెరువు వద్ద వేటగాళ్ల స్థావరాన్ని గుర్తించి అడవి పంది మాస్నాన్ని కోసి విక్రయిస్తున్న వేటగాళ్లపై మెరుపు దాడి చేశారు. అధికారులను చూసి వేటగాళ్లు పరారయ్యారు. పారిపోతున్న వేటగాళ్లను అటవీ అధికారులు వెంబడించి ఒక వ్యక్తి పట్టుకున్నారు మరి కొందరు వేటగాళ్లు పరారయ్యారు.

## మానవత్వాన్ని చాటుకున్న చత్రపతి శివాజీ సేవా సంఘం

**- కొడుకులు తండ్రిని వదిలేస్తే... వృద్ధాశ్రమానికి చేర్చిన వైనం**



2 లో..

## గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

-సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష
-రెండు రోజుల్లో మార్పు లేకపోతే గుర్తింపు రద్దు
- ఏకలవ్య పాఠశాల ఏజెన్సీకి కలెక్టర్ హెచ్చరిక

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక, పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



2 లో..

# గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు





గుండాల మండలం ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిర్లక్ష్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకుపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం" అని కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వచ్చే కేసులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలిస్తున్న ఆసుపత్రులపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల గది, ఇంజెక్షన్ రూమ్, స్టోర్ రూమ్, రక్త పరీక్షల గది తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సమగ్రంగా తనిఖీ చేశారు. డెంగ్యూ పరీక్ష కిట్ల లభ్యతపై విచారించి, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు. గుండాల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా నిర్దిష్ట గడువులో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడాన్ని గమనించి, ఇప్పటికే మంజూరైన కొత్త ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటకు మినరల్ వాటర్ వినియోగించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలపై వివరాలు తెలుసుకుని, హిందీ పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. డైనింగ్ హాల్ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి త్వరలోనే అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు పశువులపై ఆధారపడి జీవిస్తున్నందున, పశువులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, టీకాలు సమయానికి వేయించడం, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక సేవలను బలోపేతం చేసి పశుపాలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటిస్తూ పశువుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం



ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్ధార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వేటగాళ్లపై అటవీ అధికారుల మెరుపు దాడి



పట్టుబడ్డ వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుమారు 60 కేజీ ల అడవి పంది మాంసాన్ని పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలంలో ఉన్న రెండు బైకులు, రెండు సెల్ ఫోన్లుని కూడా స్వాధీన పరుచుకున్నారు. పట్టుబడ్డ వ్యక్తిని విచారణ చేపట్టి పరారైన వారి వివరాలను రాబట్టి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. స్వాధీనం చేసుకున్న అడవి పంది మాసాన్ని పెనుబల్లి తరలించి పంచనామా చేసి మాంసాన్ని తల్లాడకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. తల్లాడ శివారులోని చెరువు వద్ద కరెంటు తీగలు అమర్చి అడవి పందిని వేటాడి ఉంటారని ఎఫ్ ఆర్ ఓ ఉమా అనుమానం వ్యక్తం చేశారు. ఈ దాడిలో తల్లాడ ఎఫ్ ఆర్ వో ఉమా, డివీఆర్వో సురేష్, ఎఫ్ఎస్ఓ కాలు, ఎఫ్ బి వో లు డి. శ్రీనివాసరావు, మస్తాన్ రావు, నాగరాజు, లావణ్య, సమత, వీరభద్రం, ఎన్ రమేష్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న చత్రపతి శివాజీ సేవా సంఘం



కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)-కంటి వెలుగుల కోసం కృషి చేయడమే కాకుండా తాము సమాజ సేవలో ముందు ఉంటామని నిరూపిస్తున్నారు చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం సభ్యులు. ఒక వృద్ధుడిని కన్న కొడుకులు నిర్ధాక్షిణ్యంగా వదిలేసి వెళితే ఆ వృద్ధుడిని సేవా సంస్థ నిర్వాహకులు ఒక వృద్ధాశ్రమంలో చేర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ద్వారా ఇటీవల ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న రాంబాబు స్థానిక కేసీఓ క్లబ్ ఎదురుగా సఫాయి బస్తీకి చెందిన మౌలా అనే వృద్ధుడిని గురించారు. ఆయనను వివరాలు అడుగగా పిల్లలు వదిలేసి వెళ్లిపోయారని, తనకు ఎవరు లేరని రాంబాబుకు తెలిపాడు. స్పందించని రాంబాబు వెంటనే చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం స్థాపకులు సుంకు కనకరాజుకు చరణవాణి ద్వారా ఏమైనా సహాయం చేయగలమా అని అడిగారు. స్పందించిన అయన వెంటెనే సేవా సంఘం సభ్యుడు ఠాకూర్ నారాయణ సింగ్‌కు తెలిపారు. వెంటనే ఠాకూర్ నారాయణ్ సింగు పట్టణపరిధిలో చమన్ బస్తీలోని జ్యోతి అనాధ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం నిర్వాహకులతో మాట్లాడి, ఆ పెద్దమనిషిని అక్కడ చేర్పించారు. ఈరోజుల్లో చాలా మందికి తల్లిదండ్రులు భారంగా మారిపోతున్నారు. కానీ వాళ్లు లేకపోతే మనం ఈ లోకంలో ఉండేవాళ్లమే కాదు అనే నిజాన్ని మరిచిపోతున్నారు. తల్లిదండ్రుల సేవ చేయడం మన బాధ్యత మాత్రమే కాదు,మన కర్తవ్యము కూడా..సకాలంలో స్పందించిన రాంబాబు, ఠాకూర్ నారాయణ్ సింగ్ మంచి మనసుకు ప్రతి ఒక్కరు హృదయపూర్వక అభినందించటం గమనార్హం.

# రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలి.




**–అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్)**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం బచ్చలి సారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. విబి జి రాంజి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 100% కేంద్ర నిధులతో నడిచే ఈ చట్టాన్ని రద్దుచేసి 60% కేంద్ర నిధులతో కొనసాగిస్తామని, 125 రోజులు పని దినాలు కల్పిస్తామని చెప్పడం అంటే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయటమే అని అన్నారు. గ్రామీణ పేదలకు ఆశ చూపి మోసం చేయటమేనని, ఆకలికి గురి చేయడమే అని, అదేవిధంగా 2025 విత్తన చట్టం ముసాయిదాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విత్తనాలపై ప్రభుత్వం తరుపున రైతులకు భరోసా ఇవ్వకుండా, భద్రత కల్పించకుండా ప్రభుత్వం తప్పుకుంటుందని, నూతన విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి రైతులపై స్మార్ట్ మీటర్లతో విద్యుత్ బారాలను మోపాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రైతు వ్యతిరేక చర్యలను అఖిల భారత రైతు కూలీ సంఘం వ్యతిరేకిస్తుంది అని,ఇంతే కాక గత వ్యవసాయ సీజన్లో వచ్చిన యూరియా కొరత ఈ సీజన్లో రాకుండా సరిపడ ఉత్పత్తి చేసి రైతులకు ముందస్తుగా అందించాలని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం ) లో భాగస్వామ్య సంఘంగా ఉంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్మిస్తామని తెలియజేసారు. ఈ పోరాటంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండలంలో 5000 మంది రైతులను ఏఐకేఎంఎస్ లో సభ్యులుగా చేర్చాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, గడ్డం లాలయ్య పాయం ఎల్లయ్య అరేం జోగయ్య, జబ్బ పోతన్న, గొగ్గల సాంబశివరావు, పూణెం పొట్టయ్య, తప్పెట్ల రాములు మోకాళ్ళ సూర్యనారాయణ, పూనెం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం చేయాలి

**– డీఆర్డీఓ విద్యా చందన**





**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో, ములకలపల్లి మండలంలో పాతగంగారం గ్రామపంచాయతీ పరిధిలోని జగన్నాధపురం గ్రామాన్ని మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన సందర్శించి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైన్లు మరియు సోక్‌పిట్‌ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి, వాటి పురోగతిని సమీక్షించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, వర్షపు నీటి నిల్వలను నివారించడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం ఈ పనులు అత్యంత కీలకమని ఆమె అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం జగన్నాధపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్‌పీఏ కలిగిన స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంఘాల ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, రుణాల సక్రమ వినియోగం, ఆదాయ వృద్ధి మార్గాలు, ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగంపై సభ్యులకు మార్గదర్శకాలు అందించారు.స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక సాధికారతకు బలమైన వేదికలని, ప్రతి సభ్యురాలు బాధ్యతతో వ్యవహరించి సంఘాలను బలోపేతం చేయాలని డీఆర్‌డీఓ విద్యా చందన సూచించారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆమె తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య పరిరక్షణ, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఊరురా మొక్కలు నాటాలి - విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– నిత్యం మొక్కలు నాటుతూ..ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అవగాహన కల్పించడం కోసమే వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తీసుకున్నానని ప్రతిరోజు మొక్కలు నాటడమే తన ముందు ఉన్న ప్రధాన లక్ష్యం అని అందులో భాగంగానే మంగళవారం కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ తో కలిసి తైవాన్ మామిడి మొక్కలు నాటానని విశ్వామిత్ర చౌహాన్ తెలిపారు. తన పాఠశాలకు 15 రోజులు సెలవులు ఇచ్చారని ఊరురా వెళ్లి మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తానని అన్నారు. పచ్చదనాన్ని పెంచి భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువుతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజం అందేలా నిరంతరం బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సొంత ఖర్చులతో ప్రతిరోజు మొక్కలను కొనుగోలు చేసి సమాజం కోసం చిన్నారి తపన అభినందనీయం అన్నారు. చిన్నారి చేస్తున్న మొక్కలు నాటే యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి



పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేయాలన్నారు.

# గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్




సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రికొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి డి.వేణుగోపాల్ మంగళవారం సుజాతనగర్‌లోని ఎంఎస్ సూర్య గ్యాస్ ఏజెన్సీ గోదాం, కార్యాలయంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్, పంపిణీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే పారదర్శకంగా అందజేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఆలస్యం, అక్రమాలు, ఫిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత విభాగాల అధికారులు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు నిధులు కేటాయించాలి

**– మహాలక్ష్మి పథకం, పెంచిన, కొత్త సామాజిక పెన్షన్లకు బడ్జెట్లో నిధులు ఇవ్వాలి**

**– 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి**

కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్)–ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మహాలక్ష్మి పథకం, కొత్త, పెంచుతామనుకున్న సామాజిక పెన్షన్లకు ఈ బడ్జెట్ సమావేశంలో నిధులు కేటాయించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వ నిలబెట్టుకోవాలని 16వ డివిజన్ కార్పొరేటర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జరిగిన మహిళ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు ఇసికి వేసారిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన రోజు సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు పెంచుతున్నామని మొట్టమొదటి సంతకం పెట్టి రెండున్నర సంవత్సరాలు గడిచిన పెంచిన పెన్షన్లు అందక వృద్ధులు ,వికలాంగులు, ఒంటరి మహిళలు మానసిక వేదన గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఇంటి మహిళకి మహా లక్ష్మీ పథకం కింద రూ 2,500 అకౌంట్ లో వేస్తామన్న ఇచ్చిన హామీ నీటి రాత గానే మిగిలిపోయిందన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి భర్త చనిపోయి ఆర్థికంగా చితికిపోయినా వితంతువులకి, వికలాంగులకు, వృద్ధులకు కొత్త పెన్షన్లు మంజూరు కాక కొత్త పెన్షన్లు వస్తాయి అన్న ఆశతో వారు జీవిస్తున్నారన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నేడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకు ఇచ్చిన ఈ హామీలకు నిధులు కేటాయించి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మార్తమ్మ, ఎస్కె ఫర్జానా, ఎస్కె కుషీద్ ,బేబీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 18 మార్చ్ 2026

# హెచ్.పి.వి.వ్యాక్సిన్ - సర్వైకల్ క్యాన్సర్ నివారణకు నమ్మకమైన వ్యాక్సిన్

**- డా.డి. రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని ఆరోగ్య మహిళా సెంటర్ వద్ద హెచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమాన్ని 14-15 సంవత్సరాల బాలికల కోసం ఏర్పాటుచేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు పర్యవేక్షణ చేశారు .హెచ్.పి.వి. వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్, ఇతర సంబంధిత క్యాన్సర్లను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన టీకా. ఇది 14-15 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ కారక వైరస్ల నుండి రక్షణ కల్పిస్తుంది. సురక్షితమైనది. జిల్లాలోని 14-15 సంవత్సరాల వయసు గల బాలికలు అందరూ తమ తల్లి లేదా తండ్రి వెంట స్కూల్ ఐడెంటి కార్డ్ ( వయసు నిర్ధారణ కొరకు) తప్పక తీసుకుని వచ్చి వ్యాక్సిన్ వేయించుకోవాలి .చాలా విలువైన ఈ వ్యాక్సిన్ ను బాలికలలో సర్వైకల్ ( గర్భాశయ ) క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా నివారించడానికి ఈ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాము . ఈరోజు వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా. డి. రామారావు , ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్.ఎం.ఓ. డా.రాంబాబు ‘ హెచ్ .పి.వి. వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేశారు . అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలంగాణా డయగ్నొస్టిక్ హబ్ ను సందర్శించి అక్కడి సేవలను పరిశీలించారు. పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన పేషంట్లతో మాట్లాడారు .





# విద్యార్థినులకు క్రియేటివ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్స్‌లో ఉద్యోగాలు

**-ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలంలో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రముఖ సంస్థ క్రియేటివ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ లో ఉద్యోగాలకు ఎంపికై కళాశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఎంపికైన విద్యార్థినులు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మరియు వెబ్ డెవలపర్ హోదాల్లో సంవత్సరానికి రూ.4 లక్షల వేతనంతో నియామకం పొందారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు విద్యార్థినుల విజయాన్ని అభినందించారు. విద్యార్థినులు మంచి ఉద్యోగాలను సాధించడం వెనుక అధ్యాపకుల నిరంతర శ్రమ, మార్గదర్శనం మరియు కళాశాల నిర్వహణ అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ స్థాయికి చేరుకోవడానికి కళాశాల అధ్యాపకులు అందించిన మార్గదర్శనం, నిరంతర శిక్షణ, ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషించాయని పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ తరగతులు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ వంటి కార్యక్రమాలు విద్యార్థినులను ఉద్యోగావకాశాలకు సిద్ధం చేస్తున్నాయని, తమ కళాశాల ఎల్లప్పుడూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



ఈ విజయం సాధించిన విద్యార్థినులు భవిష్యత్తులో తమ ప్రతిభతో సంస్థలో మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు కళాశాల ప్రతిష్టను మరింత పెంచాలని, మొత్తం 84 మంది విద్యార్థినులు రిజిస్టర్ అవ్వగా 15 మంది ఎంపిక కావడం వారి కృషి, పట్టుదల మరియు ప్రతిభకు నిదర్శనమని అన్నారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ, కష్టపడి చదివితే మరియు లక్ష్యంతో ముందుకు సాగితే మంచి అవకాశాలు తప్పకుండా వస్తాయని మా కళాశాల విద్యార్థినులు మరోసారి నిరూపించారని, భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ముందుకు సాగుతూ మరిన్ని విజయాలు సాధించాలని, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఎంపికైన విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాంజనేయ స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభానికి రూ,25 వేల రూపాయలు

**అందజేసిన 18వ, వార్డు పుర కౌన్సిలర్ పెడకంటి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 17 :**



మున్సిపాలిటీ పరిధిలో గల పెద్ద చెరువు కట్ట పై వెలసిన శివాంజ నేయ స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభానికి వితరణగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత 18 వ వార్డు పుర కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ మంగళవారం శివాంజనేయ స్వామి వారి దేవాలయానికి తన వంతుగా తన స్నేహితులతో కలిసి వెళ్ళి ముందుగా అర్చకులతో ప్రత్యేక పూజలు జరుపుకున్నారు అటు పిమ్మట కమిటీ సభ్యులకు రూ, 25 వేల రూపాయలను దేవాలయ ధ్వజస్తంభానికి వితరణగా అందజేశారు అందులో భాగంగా పట్టణానికి చెందిన కొటికల పూడి కళ్యాణ్ కిషోర్ శివాంజనేయ స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభానికి తన వంతుగా రూ,10 వేల రూపాయలను స్వామి వారి కమిటీ సభ్యులకు అందజేశారు అనంతరం పెడకంటి మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభానికి ఇట్టి వితరణను అందజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తన ఆనందని వ్యక్తం చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పెడకంటికి కోటికలపూడి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్, గుగులోత్ బాలు సందీప్, ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు బయ్యవరపు నరేంద్ర, వలసాల సూర్యనారాయణరావు, మోహన్ రావు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం మీ చైర్మన్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 17 :**







మీ కోసం మీ చైర్మన్ లో భాగంగా 5వ వార్డు మహిళా వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరీ కృష్ణారెడ్డి 6 వార్డు మహిళా కౌన్సిలర్ భానోత్ మారోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరిక మేరకు సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు సహాయ సహకారంతో జి డీ పీ పల్లి వాచ్యాన్నాయక్ తండా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామాలలో ప్రతి సమస్యను గ్రామ ప్రజల ద్వారా ప్రత్యేకంగా తెలుసుకుంటూ అట్టి ప్రతీ సమస్య పై తప్పకుండా స్పందించి నూటికి నూరు శాతం దృష్టి సారించి అట్టి సమస్యలు లేకుండా చేస్తానని పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ , మహిళా వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, 6 వార్డు మహిళా కౌన్సిలర్ బానోత్ మారోణి పంతులు నాయక్ యువ నాయకులు బానోత్ చందూ నాయక్, కర్నాటి కనికిరెడ్డి, బానోతు లక్ష్మణ్, ఈదర మారేశ్వర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు , అభిమానులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా భూదేవి శ్రీదేవి శ్రీనివాసుల కళ్యాణం

**-కనురాల తిలకించిన భక్తులు -కళ్యాణం కమనీయం**

**వైరా సూర్య ఆర్సి:---**





వైరా లోని హనుమాన్ బజార్ లో ఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో 23 వార్షికోత్సవం మూడు రోజులు పాటు వేడుకలుఅత్యంత ఘనంగా నిర్వహించారు మహా లక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకములు పూజలు నిర్వహించారు మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు భాజా భజంత్రీలు నడుమ కళ్యాణోత్సవం మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవాలను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ నిర్వహించి కళ్యాణ ఉత్సవం నిర్వహించారు కళ్యాణోత్సవంలో స్వామివారికి నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు స్వామివారి విగ్రహాలను వారి అందించారు అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగు భట్ల రాజశేఖర్ శర్మ ఆలయ అర్చకులు తిరునగరి రాము శ్రీనివాస కళ్యాణం నిర్వహించి భక్తులకు సకల శుభాలు కలగాలని కళ్యాణ వేడుక విశేషాలను భక్తులకు వివరించారు ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీదేవిభూదేవి శ్రీనివాసుల కళ్యాణం తిలకించి పునీతులయ్యారు అత్యంత వైభవపేతంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో 20 జంటలు పీటల మీద కూర్చుని కళ్యాణ నిర్వహించారు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీనివాసరావు దంపతులు ఓర్సు శీను బండారు తిరుపతిరావు ఆంజనేయులు దేవుళ్ళ గోవిందరావు ఓర్సు రాజు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్‌గా త్రివేణి





**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....**

రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం నందు, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు, త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ ముమ్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యలో కూడా ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృడత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు..

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

కొణిజర్లకు చెందిన నిరుపేద మైనారిటీ విద్యార్థి ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా నిలవడం అభినందనీయమని ఖజానా శాఖ ఉపసంచాలకులు వై. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం నాడు కలెక్టరేట్ లోని ఖజానా శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ ఉస్మాన్ కు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా అందించిన ఇరవైవేలరూపాయల చెక్కును అందజేసి అభినందించారు. కొణిజర్లకు చెందిన నిరుపేద మైనారిటీ వర్గానికి చెందిన షేక్ హసన్, అబ్బాస్బీ దంపతుల కుమారుడు ఉస్మాన్ మధ్యప్రదేశ్ లో ఫోరెన్సిక్ డిగ్రీ చదువుతుండగా, ఆర్థిక చేయూత కై పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు నేపద్యంలో ఆర్థిక చేయూత కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అంగీకరించి, ఆమేరకు ఈరోజు చేయూత గా చెక్కు అందజేసింది.



ఖజానా శాఖ కార్యాలయంలో ఉప కోశాధికారులు బినాగేంద్రకుమారి, యం వేలాద్రి, బి శారద, వై మంజుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, విశ్రాంత యంపిఓ డిలక్ష్మయ్య పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు















**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు తమ మిత్రులకు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు ఖర్జూ రాలు,పండ్లు, సేమియాలు అం దించి తమ ఆత్మీయ అనుబం ధాన్ని చాటారు. మతసామర స్యానికి ప్రతీకగా పాఠశా లలో అన్ని తరగతుల విద్యార్థులు రంజాన్ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచమంతటా మతసామరస్యాన్ని చాటుతూ రంజాన్ వేడుకలను నిర్వహించి తోటి మానవుల పట్ల తమ ఆదరాభిమానాలను ప్రదర్శించే పండుగ రంజాన్ పర్వదినం అని పేర్కొన్నారు. కఠోర ఉపవాసాన్ని ఆచరించి చివరి రోజు ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని జరుపుకుంటు న్నారని తెలిపారు. రంజాన్ మాసంలోనే పవిత్ర ఖురాన్ మత గ్రంథం దివి నుంచి భూమికి చేరిన పవిత్ర మాసం అని తెలియజేశారు. ఓర్పు,సహనం, త్యాగనిరతి,పరోపకారం,దానధర్మ భావనలు రంజాన్ పర్వదినం మనకి అందరికీ సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**-రాష్ట్రస్థాయిలో అనుభవై ద్యుల సంఘాల సమాఖ్యను బలోపేతం చేయాలని పిలుపు**

**-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధ్యక్షులు పిట్టల**




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌ని 307 ప్లాట్ లో తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన ప్రస్తుతం గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చే విషయంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మన ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 428 జిఓను ప్రభుత్వం రద్దు చేయాలని ఐఎంఏ డాక్టర్లు హైకోర్టులో రిట్ పిటీషన్ వేసిన దానిపై తెలంగాణ అనుభవిద్దల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మన గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని విషయంపై 428 కొనసాగించే విధంగా మన తరపునుంచి పిటిషన్ వేయాలని కోరారు. అలాగే గ్రామీణ వైద్యులకు టీఎంసీ అధికారుల బృందం గ్రామీణ వైద్యులపై దాడులను ఆపివేసే విధంగా కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని సూచించారు. అనుభవ వైద్యుల సంఘాల రాష్ట్ర సమాఖ్యకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పూర్తి సహాయ సహకారాలు తోపాటు ఆర్థిక వనరులను సమకూరుస్తామని తెలిపారు. ఈ సమావే శంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి మాట్లాడుతూ అధ్యమైనంత త్వరగా గ్రామీణ వైద్యులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్య లను శాశ్వతంగా పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ పాల్గొన్నారు.

# ఆన్లైన్ దరఖాస్తుల హార్డ్ కాపీలను మార్చి 25 లోపు ఎస్సి కార్యాలయంలో సమర్పించాలి...

**-ఈడీ ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు**

**-స్వయం ఉపాధి పథకాలకు మార్చి 24 లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

2025-26 సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి పథకాలకు నిరుద్యోగ ఎస్సి యువతీ, యువకులు మార్చి 24 లోగా తమ దరఖాస్తులను https://tgobmms.cgg.gov.in ఆన్లైన్ లో నమోదు చేసి, మార్చి 25 లోగా సంబంధిత ఆన్లైన్ దరఖాస్తుకు ధృవ పత్రాలను జతచేసి హార్డ్ కాపీలను కలెక్టరేట్ లోని ఈడీ, ఎస్సి కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాలని ఈడీ ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ ఎస్సీ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నదని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని నవీన్ బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థి మోక్షిత్ నాయక్‌కు పాలేరు నవోదయ పాఠశాలలో అవకాశం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 17 :** కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ జవహార్ విద్యా సమితి ఎంతో ప్రతిష్టాత్మకంగా 13 12 2025 నాడు దేశవ్యాప్తంగా నిర్వహించబడిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షల్లో ఖమ్మం జిల్లా పాలేరు నవోదయ పాఠశాలలో కల్లూరు మున్సిపాలిటీలో గల ప్రముఖ శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థికి పాలేరు నవోదయ పాఠశాలలో అవకాశం దక్కింది విద్యార్థి మోక్షిత్ తల్లిదండ్రులకు గాయత్రి కోచింగ్ సెంటర్ అధినేత గునుకుల ఈశ్వర్రావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కూకలకుంట రవి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కూకలకుంట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీ గా సాధు కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీగా వంకదారు రామకృష్ణ, కోశాధి. కారిగా కొప్పుల కేశవరెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా నల్లగట్ల విజయకుమార్, స్పోర్ట్స్ గేమ్స్ జేవీ.నరేంద్ర, మహిళా ప్రతినిధిగా ఎస్కే.జీనత్ హస్సీనా, ఈసీ మెంబర్లుగా గుంట్రు శ్రీనివాసరావు, మోదుగు నరేష్ లను ఎన్నుకున్నారు. ఈనెల 26న బార్ అసోసియేషన్ ఎన్నికలు జరపమని తెలంగాణ బార్ అసోసియేషన్ ఎన్నికలషెడ్యూల్ విడుదల చేసింది. సత్తుపల్లిలో ఈనెల 9నుంచి 11వరకు నామినేషన్ ప్రక్రియ సాగగా 16న నామినేషన్లు ఉపసంహరణ కావడంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవమైంది. ఎన్నికల అధికారిగా ఎస్ లక్ష్మణరావు వ్యవహరించారు. కాగా ఉపాధ్యక్షుడి ఎన్నిక ఈనెల 26న జరుగనుంది. ఏప్రిల్ 1నుంచి ఏడాది వరకు ఈ నూతన కార్యవర్గం కొనసాగనుంది.

## రెప్పపాటులో తప్పిన ప్రమాదం...

### -ఒక్క అడుగు తేడాతో ఇంటి పెచ్చులూడిన పై కప్పు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** ఒకే ఒక్క అడుగు బయటకు పడటంతో ఒక్కసారిగా పై కప్పు పెచ్చులూడి పడ్డాయి. దీంతో పెను ప్రమాదం నుంచి తప్పించు కున్నారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి .నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా కు చెందిన తేజావత్ కోటేశ్వరరావు ఇంటి పై కప్పు శిధిలావస్థలో ఉండటంతో పై పెచ్చులూడి పడ్డాయి.మంగళవారం ఉదయం కోటేశ్వరరావు సతీమణి బుజ్జి భర్త కోటేశ్వరరావు కు భోజనం పెట్టేందుకు ఇంట్లో కి వెళ్లి అన్నం పెట్టుకుని ఒకే ఒక్క అడుగు బయటకు పడింది.అంతే ఒకేసారి భారీ శబ్దం వచ్చింది.ఇంటి పై కప్పు పెద్ద ఎత్తున పెచ్చులూడి పడ్డాయి. పెద్ద పెచ్చులు ఊడి పడటంతో ఉలిక్కిపడి బాధితురాలు భయంతో పరుగులు తీసింది.రెప్పపాటులో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పెచ్చులు ఇంట్లో సామాన్లు పై పడడంతో అవి దెబ్బతిన్నాయి. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కోటేశ్వరరావు అప్పటివరకు ఇంట్లో ఉన్నాడు. కాసేపు బయట ఉందామని అప్పుడే బయటకు వెళ్లాడు. ఆయనకు భోజనం తెచ్చేందుకు వెళ్లిన సమయంలోనే ఈ ప్రమాదం జరిగింది. లేకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

# ఉచిత వైద్య శిబిరం

## - కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్ట



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99-రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళ వారం నాడు స్థానిక సత్తుపల్లి పురపాలక సంఘ కార్యలయంనందు వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారం తో పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనైనది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రిహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు ప్రారంభించినారు .ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల ఇంతటి శ్రద్ధ చూపుతున మున్సిపల్ అధికారులకు డాక్టర్ మట్టా దయానంద్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులకు డిపి ఫిగర్ బ్లడ్ టెస్ట్ లు చేసి వాటికి సంబంధించిన వ్యాధులకు మందులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషినల్ డి ఎంహెచ్ఓ చందునాయక్ , డాక్టర్ అవినాష్ , కమిషనర్ , వైద్య సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు మహమ్మద్ నసీమా, బండారు శరత్ చంద్ర, జగన్నాధం శ్రీను, జొన్నలగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక

### - డాక్టర్ మట్టా , ఐఎన్టీయూసీ నేత క్రాంతి కుమార్.







**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సోదర భావానికి, మత సామరస్యానికి నిలుస్తున్నాయని సత్తుపల్లి నాయకులు ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా సింగరేణి కొమ్మేపల్లి కాలనీలోని మసీదులో స్థానిక నాయకులు షేక్ బాజీ నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తీగల క్రాంతికుమార్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తార్ విందులు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తున్నాయని , రంజాన్ పండుగ క్రమశిక్షణకు , దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని వారు ఆకాంక్షించారు. సింగరేణిలో మత సామరస్యాన్ని కాపాడడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రముఖులు , మత పెద్దలు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొని సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా , నరసింహ రావు , నాని , వార్డ్ కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావు , ఐఎన్టీయూసీ నాయకులు పోగుల నాగేశ్వరరావు , చెరుకు రాజు , రాంబాబు , రమేష్ , చార్లెస్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి గారు , బాజీ , ఖలీల్ , పటాన్ , విసుబ్ ఖాన్ , సుభాని , ఖాదర్ బాబా , ఖాజ , దేవళ్ళ శ్రీనివాస్. చల్లా వెంకటేశ్వరరావు.ఇతర ముఖ్య నాయకులు , స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం






**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** హైదరాబాద్ ఆంధ్ర క్రిస్టియన్ తీలోజికల్ కాలేజీ రెవ. ప్రో ఫిసర్ పాలేటి అలెగ్జాండర్ మొదటి జ్ఞాపకార్థం సందర్భంగా వారి సతీమణి నోయకుమారి మరియు కుటుంబ సభ్యుల సహకారంతో మంగళవారం మధిర ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకు మతిస్థిమితం లేని వారికి అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అలెగ్జాండర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇలాంటి కార్యక్రమాల కొరకు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

## గంజి నారాయణ మృతికి సంతాపం తెలిపిన డాక్టర్ వాసిరెడ్డి



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంజి నారాయణ మంగళవారం తెలురుఝమున మరణించారు. ఆయన మరణం వార్త విన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆయన పార్ధివా దేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారువారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డా. రామనాథం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలకంగా ఉన్న గంజి నారాయణ మృతి తెలుగుదేశం పార్టీకి తీవ్ర లోటని ఆయన అన్నారు. పార్టీలో తనతో పాటు చివరి వరకు పార్టీ అభివృద్ధికి గంజి నారాయణ కృషి మరవలేనిదని డాక్టర్ రామనాథం తెలిపారు.

# చర్మకారుల సమస్యలు పరిష్కరించాలి

**-షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి చేసి షాపులు కేటాయించాలి**

**-చర్మకారుల సంఘం నాయకుల విజ్ఞప్తి**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం పట్టణంలో చర్మకారుల కోసం నిర్మాణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను త్వరగా పూర్తి చేసి షాపులు కేటాయించాలని చర్మకారుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, 58వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్‌లకు వినతిపత్రం అందజేశారు. చర్మకారులు తెలిపిన వివరాల ప్రకారం గత 30 సంవత్సరాలుగా చెప్పుల కుట్టు వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తు న్నామని తెలిపారు. సుమారు 20 సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ వారు శివసేన్స్ ఎదుట 26 షాపులు నిర్మించినప్పటికీ, అవి శిథిలావస్థకు చేరుకోవడంతో ఉపయోగించుకోలేక పోయామని చెప్పారు. ప్రస్తుతం జీవనోపాధి కోసం రోడ్ల పక్కన తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణా నికి శంకుస్థాపన చేసి







నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే కునంనేని సాంబశివ రావు కూడా కాంప్లెక్స్ నిర్మా ణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందు వల్ల అధికారులు తక్షణమే స్పందించి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పూర్తి చేసి, అర్హులైన చర్మకారులకు షాపు లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చదలవాడ సూరి, గౌరవ అధ్యక్షుడు సత్తాల ఎంకన్న, పెద్దపూడి రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపూడి నాగేంద్రబాబు, సభ్యులు ఆముదాల ప్రసాద్, గద్దపారుల శ్రీను, అంబాల శ్రీను, జైదల వెంకన్నచుట్టుగుళ్ళ రాంబాబు, చుట్టుకుల నాగరాజు, ఆముదాల రాజేష్, మొగిలి పాక మురళీకృష్ణ, సీతారాములు, కుసపాటి నర్సింగ్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూక్య రమణి పార్థివదేహాని నివాళులర్పించిన గిరిబాబు

**జూలూరుపాడు సూర్య (మేజర్ న్యూస్)-**



సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ భూక్యా జవహర్లాల్ మాతృమూర్తి భూక్యా రమణి సోమవారం రాత్రి మరణించారు.రమణి మరణించిన సమాచారం అందుకున్న వైరా నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కొమ్ముగూడెం లోని జవహర్లాల్ నివాసానికి వెళ్లి భూక్య రమణి పార్థివదే హాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా సేవ,జవహర్,ఉప సర్పంచ్ నవీన్,భూక్యా దేవీలాల్,వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఐటీడీఏ పీవో రాహుల్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స పొందిన ఐ .కవిత పేషంట్ ను ఐటిడిఏపి. ఓ బి .రాహుల్ మంగళవారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా వారి యొక్క ఆరోగ్య పరిస్థితి మరియు చికిత్స విధానంపై పేషెంట్ మరియు వారి బంధువులు తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి అరుదైన మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను కేవలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చేయడం హర్షనియమని మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ శైలేష్ కుమార్. డాక్టర్ రామ్ ప్రసాద్ ను చిరు సత్కారం తో అభినందించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో గల వివిధ వార్డులలోని రోగులను వద్దకు స్వయంగా వెళ్లి ఆస్పత్రి సేవల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో గల ల్యాబ్, వార్డులు ఓపి అండ్ ఫార్మసీ. బ్లడ్ స్టోరేజ్ సెంటర్.. మెడికల్ వార్డు. పి ఓ డబ్ల్యు వార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని డాక్టర్లు, సిబ్బంది సేవలను అభినందించారు. ఆస్పత్రి ఆవరణలోని ప్రదేశాలను, మెరుగైన చికిత్స అందిస్తున్న సేవలపై పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ ఎం ఓ డాక్టర్ సోమరాజు దొర ఐటీడీఏ పీవో బి .రాహుల్ కి వివరించారు.

# భారతీయ సంస్కృతి చాలా గొప్పది

**- గొప్ప సంకల్పం ఏర్పరచుకోవాలి.**

**- విశ్వశాంతి లో ముందస్తు ఉగాది వేడుకలు.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

భారతీయ సంస్కృతి చాలా గొప్పది ప్రతి పండుగ ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది.జీవితంలో ఎలాంటి పరిస్థి తులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలనే సందేశాన్ని తెలుగువారి నూతన సంవత్సరం (ఉగాది) సూచిస్తుందనివిశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.ఉగాది పర్వ దిన ప్రాముఖ్యతను తెలిపేలా మంగళవారం విశ్వశాంతి లో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో ఈ వేడుకలకు హాజరయ్యారు. ఉగాది ప్రాముఖ్యత అంశంపై విద్యా ర్థులకు డిబేట్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మామిడి తోరణాలతో అలంకరించి ఉప్పు, కారం, తీపి , వగరు, చేదు , పులుపు లతో ( షడ్రుచులు ) కూడిన ఉగాది పచ్చడి అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ.... జీవితంలో ఎదురయ్యే ఆనందం, ఆశ్చర్యం, ఆసక్తి, విజయం, అపజయం, బాధ లను ఎదుర్కోవాలని ఈ షడ్రుచులు సూచిస్తాయన్నారు.జీవితంలో ఆనందం, సంతోషం మాత్రమే కాదు. కష్టాలు కూడా వస్తాయి. గొప్ప సంకల్పం ఏర్పరచుకుని వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

**నూతన సంవత్సర ప్రతిజ్ఞ.**

తెలుగువారి నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే పండుగ ఉగాది. నూతన తీర్మానాలతో మంచి అలవాట్లు అలవరచుకోవడానికి ఉగాది సరైన సమయం. మంచి లక్ష్యాలను ఏర్పరచు కొని ప్రతిరోజూ సమయానికి చదవడం ప్రారంభిస్తామని,చెడు అలవా ట్లకు దూరంగా ఉంటానని, పెద్దలను గౌరవిస్తానని, భవిష్యత్తులో మంచి పౌరునిగా ఎదుగుతానని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు .ఉగాది కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకు రావాలని పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి గత నాలుగు రోజుల క్రితం అదృశ్యంమై నాలుగో రోజు అనుమానస్పద స్థితిలో విగత జీవిగ కనిపించాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుండాలకు చెందిన మాదాల వెంకన్న (55) కిరాణ షాపు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 14న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి నుండి బయటకు పోయాడు. సాయంత్రానికి ఇంటికి రాకపోవడంతో గత రెండు రోజులుగా చుట్టు పక్కల గ్రామాలు, బంధువుల దగ్గర వెతికినప్పటికీ ఆచూకి లభించకపోవడంతో పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం గుండాల పరిసర ప్రాంతాల్లో గాలిస్తుండగా అతని ఇంటికి సమీపంలోని ఓ మొక్కజొన్న చేనులో విగత జీవిగా కనిపించాడు. గుండాల సీఐ తీరుపతి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోయి కనిపించడంతో కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగితెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు మానసిక-శారీరక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఋతీవవతీ Guidance Cell ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి, అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ మరియు ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డా. పి. మనోరమా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత తమ మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యాన్ని సమానంగా కాపాడుకోవాలని సూచించారు. చదువు ఒత్తిడులు, ఆందోళనలు ఉన్నప్పటికీ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని తెలిపారు. సమయానికి పోషకాహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం, నిత్య వ్యాయామం చేయడం, సరిపడ నిద్ర తీసుకోవడం వంటి మంచి అలవాట్లు అలవరచుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.విద్యార్థినులకు ప్రత్యేకంగా





గైనిక్ విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానంతరం కళాశాల సిబ్బంది డాక్టర్ మనోరమను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, Career Guidance Cell కోఆర్డినేటర్ డా. ఎస్. ఇందిర, చీూ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. సుజాత అధ్యాప కులు డా. వి. నాగరాజు, డా. కే. రామకృష్ణ, పి. శ్రీనివాస్, పి. లక్ష్మీనారాయణ, కే. వెంకటేష్, షేక్ ఇమ్రాన్, పి. మాధురి, ఎస్. జ్యోతి, ఎం. హారిక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

### -నిరుపేద అనాథ వృద్ధురాలుకు సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్ చేయించి కంటిచూపు ప్రసాదించి, మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక ఖమ్మం నగరంలో సెయింట్ మేరీస్ వృద్ధుల ఆశ్రమం లో నివసిస్తున్న నిరుపేద అనాథ వృద్ధురాలైన మంగా కృష్ణకుమారి కి "వాసన్ ఐ కేర్ హాస్పిటల్" లో నిపుణులైన వైద్యులచే ఉచితంగా అన్ని రకాల పరీక్షలు సొంత ఖర్చులతోలి "కంటి ఆపరేషన్" చేయించి, ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు ఐ డ్రాప్స్ అందజేసి, పల్లా కిరణ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్న ఇటీవలే పల్లా కిరణ్ నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో ఈ వృద్ధురాలు వైద్య పరీక్షలు చేసుకొనగాలి వెంటనే డాక్టర్లు కంటి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించగా నా అంటూ ఎవరూ లేని అభాగ్యురాలు పల్లా కిరణ్ ను సంప్రదించగా మానవతా దృక్పథంతో స్పందించి, ఆపరేషన్ చేయించారు.గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు పల్లా కిరణ్.ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు మరియు



యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న పల్లా కిరణ్ తెలిపారు

# భూ అక్రమార్కుల ఖాతాల సీజ్

### బ్యాంకులకు సిఫారసు చేసిన ఖానాపురం పోలీసులు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు ఆక్రమణలకు పాల్పడిన వారి పై ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు, ఖమ్మం జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ ల లోను గతంలో కేసులు నమోదు చేశారు. అట్టి కేసు లోని ముద్దాయి లను కొందరిని ఇప్పటికే అ- రెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండు కు పంపగా మరి కొందరు పరారీలో ఉన్నారు. పలు నేరముల లో పాల్గొనిన ముద్దాయి లు గ్యాంగ్‌గా ఏర్పడి, తాము ఓ పి డి ఆర్ సభ్యులమని వెలుగు మట్ల భూదాన్ భూములను అమ్మకానికి చూపించి అనేకమంది అమా యకులను మోసం చేశారు. ఈ చర్యల వల్ల అనేక మంది ఇల్లు లేని బాధితులు వీరికి భారీ మొత్తము లో డబ్బులు ఇచ్చినారు ఇట్టి డబ్బులతో వివిధ రకాల బ్యాంక్ ల ద్వారా అనధికారిక లావాదేవీలు జరిపినారు. అట్టి కేసుల దర్యాప్తులో బాగంగా నిందితులు అనుమా దాస్పదంగా నడిపిన బ్యాంక్ అకౌంటు లను ఫ్రీజ్ చేయుటకు ఆయా బ్యాంకుల వారికి ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ ఆదివారం సిఫార్సు చేశారు. దీనికి సంబందించి మూడు బ్యాంక్ అకౌంటు లను హోల్డ్ చేశారు. ఈ కేసులకు సంబందించి ముద్దాయిల చేతిలో మోసపోయిన భూధాన్ బాదితులు తొమ్మిది మంది చిర్రా చంద్రకళ, చిర్రా గీతాంజలి, నకుతాలి పుల్లమ్మ, కందగట్ల పాపయ్య,ల దగ్గర తలా మూడున్నర లక్షలు చొప్పున పద్నాలుగు లక్షల రూపాయలు ఇట్టి మోసగాళ్ల చేతులో మోసపోయినట్టు ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ని కలిసి తాజాగా ఆదివారం ఫిర్యాదు చేశారు.

వారి వద్ద వున్న రశీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోబాబవే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, యు సి సి ఆర్ ఐ (ఎంఎల్) పార్టీ పేరుతో వాటిపై పి అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి వున్నవి అయితే ఇట్టి ప్రింట్ చేయబడి వున్న రశీదులు పోలేబోయిన ముత్తయ్య దూరదేశపూర్వకం గా అమాయక ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశం తో తాను అట్టి పేరు తో పై నకిలీ రసీదులు ఇచ్చినాడు పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ అయింది. అంతేకాక ఇట్టి భూదాన్ భూములలో స్థలాలు ఇస్తామని ప్లెక్సీలు వేసి ఫోటో గ్రాఫర్ లను వారి కార్యక్రమాలకు ఉపయోగించుకున్నారు వారి మాటలకు ప్రలోభ పడి వారు చెప్పినట్లు గా వారు వ్యవహరిం చినారు ఇట్టి విషయం పై దర్యాప్తు నిర్వహించబడుతునది అదే విదముగా ఇట్టి భూదాన్ కేసులలో ప్రత్యక బృందాలతో దర్యాప్తు చేపట్టనైనది. ఈ విధముగా మోసగించిన డబ్బుతో వారు వారి స్వంత ఖర్చులకు, అవసరాల కు వాడినారు. పై విదముగా అమాయక ప్రజలను ప్రేరేపించి వారిని ఆశ పెట్టి భూదాన్ భూముల్లో గృహ స్థలాలు ఏర్పాటు చేస్తామని చెప్పి బాదితుల వద్ద డబ్బులు వసూలు చేశారు అని ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో వారి బ్యాంక్ ఖాతాలను సీజ్ చేశారు.

# మండల కేంద్రంగా MROను కలిసి మెమోరాండం సమర్పించిన BJP నాయకులు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు గారి ఆదేశాలమేరకు ఖమ్మం 1 వ పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ అధ్యక్షతన స్థానిక వీ=ూ గారిని కలిసి మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి 420 హామీలను ఇచ్చి యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఈరోజు వరకు కూడా ఏ ఒక్క హామీల నెరవేర్చక పొగ రైతులను, విద్యార్థులను, మహిళలను, వికలాంగులను ప్రతి రంగాల వారిని ఓట్ల కోసమే వారిని మోసం చేసిందే తప్ప ఏ పథకాలను వారిని అందించకపోగా పేదవారిని మోసం చేసిన ఘనత అని కాంగ్రెస్ ప్రభుత్వంది అని తెలిపారు. మండల రెవెన్యూ అధికారిగా సర్టిఫికెట్స్ జారీ చేసే విషయం లో మరియు సంక్షేమ పథకాలను ఆంఫించే విషయం లో పారదర్శకంగా అర్హులకు అందేవిధంగా చుడాలని వీ=ూ గారిని కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా



ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, జిల్లా నాయకులు కోటమర్తి సుదర్శన్,బండ్ల రిగాన్ ప్రతాప్, మండల నాయకులు పాలేపు రాము, తుమ్మ ఇందు, బాలి బిందు, మేడ సంపత్, మరిమెల్ల రామకృష్ణ, లు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణకు మాజీ ఎంపీ నామ నివాళి

**తల్లాడ, మార్చి17**

**సూర్య న్యూస్**





తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఇఓ మోరంపూడి సత్యనారాయణ గారి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకుని సత్యనారాయణ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం వారి సోదరుడు మోరంపూడి ప్రసాద్ రావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీను, దుగ్గిదేవర అజయ్, బీఆర్ఎస్ నాయకులు నాయుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కనకయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంకటరెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కూకలకుంట రవి

**సత్తుపల్లి మేజర్**

**సూర్య న్యూస్:**



సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కూకలకుంట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా సాధు కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీగా వంకదారు రామకృష్ణ, కోశాధికారిగా కొప్పుల కేశవరెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా నల్లగట్ల విజయకుమార్, స్పోర్ట్స్ గేమ్స్ జేవీ.నరేంద్ర, మహిళా ప్రతినిధిగా ఎస్కే.జీనత్ హస్సీనా, ఈసీ మెంబర్లుగా గుంట్రు శ్రీనివాసరావు, మోదుగు నరేష్ లను ఎన్నుకున్నారు. ఈనెల 26న బార్ అసోసియేషన్ ఎన్నికలు జరపమని తెలంగాణ బార్ అసోసియేషన్ ఎన్నికలషెడ్యూల్ విడుదల చేసింది. సత్తుపల్లిలో ఈనెల 9నుంచి 11వరకు నామినేషన్ ప్రక్రియ సాగగా 16న నామినేషన్లు ఉపసంహరణ కావడంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవమైంది. ఎన్నికల అధికారిగా ఎస్ లక్ష్మణరావు వ్యవహరించారు. కాగా ఉపాధ్యక్షుడి ఎన్నిక ఈనెల 26న జరుగనుంది. ఏప్రిల్ 1నుంచి ఏడాది వరకు ఈ నూతన కార్యవర్గం కొనసాగనుంది.

# రైల్వే లైన్ భూసేకరణపై జేసీతో సమావేశం...

**-డోర్నకల్- భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూ -సేకరణ చేసిన భూములకు రేటు విషయంలో... చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో సమావేశం..**

**-ప్రభుత్వ ఇచ్చే పరిహారం చాలదు.. భూ నిర్వాసితులకు ఇళ్ల నిర్వాసితులకు న్యాయం చేకూర్చండి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 17ఉడోర్నకల్- భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూ సేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు కోరిన రేటును నిర్ణయించేందుకు అధికారులు అంగీకరించ కపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.91 లక్షల చొప్పున, ఇళ్ల స్థలాలకు గజానికి రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలని బాధితులు అధికారులను కోరారు. ఆ రేటు సాధ్యపడదని అధికారులు తేల్చివేస్తూ వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.18 లక్షలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6,300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. నిర్మించిన ఇళ్ల విషయంలో మున్నీర్ అనే బాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 లక్షలు వస్తాయని ఉదాహరిస్తూ అధికారులు ప్రకటించారు. ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. బహిరంగ మార్కెట్లో సింగరేణి గ్రామ పరిధిలోని భూములు తక్కువగా ఉండటం ధరలు ఎక్కువగా ఉండటం,సింగరేణి బొగ్గు గనులు ఉండటంతో భూముల ధరలకు రెక్కలు వచ్చినవి. బహిరంగ మార్కెట్లో ఎకరం భూమి కోటి రూపాయలు పలుకుతుంది.

జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను కూడా పరిగణలోకి తీసుకుని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు. మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకుని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు.రైతులు, ఇళ్లు కోల్పోయిన వారు కోరిన విధంగా పరిహారాన్ని చెల్లించి న్యాయం చేయాలని కోరుతూ.. సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో జేసీ శ్రీనివాసరెడ్డికి నిర్వాసితులు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సమావేశంలో సింగరేణి తాసీల్దార్ రమేశ్,రైల్వే జేఈ శ్రీకాంత్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జగదీశ్, జీపీఓ బంపర్ పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే సహకారంతో సర్పంచుల సంఘం

**అధ్యక్షులుగా ఎందుకు నందుకు ధన్యవాదములు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చి 17ఉ సింగరేణి పంచాయతీల సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులుగా భూక్యా రంజిత్ కుమార్ ను ఎన్నుకునే దానికి సహకరించిన వైరా శాసనసభ్యులు గౌరవ శ్రీ మాలోత్ రాందాస్ నాయక్కిన్నను ఏనుకున్న నా తోటి సర్పంచ్ లకు, సహకరించిన మిత్రులకు,అందరికి నా హృదయ పూర్వక ధన్యవాదములు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సర్పంచ్ ల సమస్యలు, పరిష్కరించేదానికి, ఎప్పుడు కృషి చేస్తాను.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా

**రేగులగుడెం గ్రామపంచాయతీలోని పనులను పరుగులు పెట్టిస్తున్న సర్పంచ్..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చి 17ఉసింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా పంచాయితీ పనులను పరుగులు పెట్టిస్తున్నారు.ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చీమలవారిగూడెంలోనే ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి బుగ్గ వాగు బ్రిడ్జి వరకు శుభ్రం చేయడం జరిగింది. గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాన్నిటికీ గ్రామ ప్రజలందరూ కూడా సహకరించాలని పరిశుభ్రత పాటించాలని గ్రామ అభివృద్ధిలో అందరూ పాటుపడాలని సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు అద్ద గోద ఐలయ్య పాలకవర్గ సభ్యులు చెవుల కళావతి చీమల సర్వయ్య గ్రామ పెద్దలు కోటయ్య వెంకట నరసయ్య భద్రయ్య వెంకటేశ్వర్లు మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీలకోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి..

**-కారేపల్లిలో సంక్షేమ పథకాల అభిప్రాయసేకరణ..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చి 17ఉతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లి మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలను సాకుగా చూపి వాగ్దానాలను అమలు చేయకుండా తప్పించుకోవాలని చూడడం సరికాదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సంక్షేమ పథకాల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2500, వఅద్ధాప్య వితంతు పెన్షన్ రూ.4వేలు వికలాంగులకు రూ. 6వేలు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ రూ.లక్ష తో పాటు తులం బంగారం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ రూ.500, వ్యవసాయ కూలీలకు ఏడాదికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ.12వేలు, రైతులకు రుణమాఫీ తో పాటు పెండింగులో ఉన్న రైతు భరోసా విడుదల చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు, విద్యా, వైద్య రంగాన్ని మెరుగుపరచటం ద్వారా ప్రజల అభిమానాన్ని చూరగొనాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలక భూమిక పోషిస్తున్న స్కీమ్ వర్కర్ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే బడ్జెట్‌లో నిధులు కేటాయించి నిజాయితీకి కట్టుబడాలన్నారు. హామీలు వేగవేతకు ప్రయత్నిస్తే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కమిటీ మండల నాయకుల ముండ్ల ఏకాంబరం, కొండబోయిన ఉమావతి, తలారి దేవ ప్రకాష్,అన్నారావు కఅప్ప, పాసిని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి జామే మసీదుకు ఏసీ వితరణ...



**సింగరేణి సూర్య మేనేజ్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 17ఉకారేపల్లి జామే మస్జిద్ కు దివంగత రైల్వే ఉద్యోగి షేక్ సర్దార్ జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.60 వేల విలువైన ఏయిర్ కండిషనర్ ను మంగళవారం వితరణ చేశారు. సర్దార్ కుమారులు షేక్ సద్దాం, ఆజం కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ముస్లిం పెద్దలకు అందజేశారు. ఈసందర్భంగా దాతలను ముస్లిం పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జామే మస్జిద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ, షేక్ అబ్దుల్ మతీన్, యాకుబ్ పాషా, షేక్ జహీర్, షేక్ జావీద్, మొహమ్మద్ రెహమాన్, ఫిరోజ్ (బాది), షేక్ రియాజ్,షేక్ జాఫర్, మహబూబ్ పాషా, షేక్ యాకుబ్,ఇస్మాయిల్, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

# 20 నుండి శ్రీ కోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చి 17ఉ మండల పరిధిలోని శ్రీ కోటమైసమ్మ దేవాలయంలో ఈనెల 20నుండి మూడు రోజుల పాటు పవిత్ర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈఓ కె.వేణుగోపాలాచార్యులు తెలిపారు.మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణ యజుర్వేద పండితులు కొడమంచిలి ఫణికుమార్ ఆధ్వర్యంలో 20వ తేదిన మంగళవాయిద్యాలు, మంగళతోరణములు, మహివిద్యపాశు పతీహోమము ఉంటుందన్నారు. 21వ తేదిన శ్రీ భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారి మహన్యాస పూర్వర ఏకాదశ రుద్రాభిషేకము జల బిందెల అభిషేకం, సాముహిక కుంకుమ పూజ,శ్రీమహా త్రిపుర సుందరి బ్రహ్మ విద్యా మంత్రీహోమము,22వ తేదిన మహాపుష్పార్చన, మహాపూర్ణాహుతి నిర్వహించటం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల మూడు రోజులు దాతలు రావూస్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్, ఇల్లందు. శ్రీకాకతీయ స్కూల్, ఇల్లందు,సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్, ఇల్లందు, జక్కుల రామకోటేశ్వరావు, సీఐ జక్కుల శంకర్ రావు, జక్కుల వెంకటగిరి కృష్ణారావు లచే అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

సూర్య
బుధవారం 18, మార్చి 2026

# కార్మిక సమస్యల పరిష్కారం కోసం గనులు, డిపార్ట్మెంట్ల వద్ద ఏ ఐటియుసి ధర్నాలు

-సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలని డిమాండ్

-- డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య





ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)-ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో మంగళవారం ఇల్లందు ఏరియా జెకెఓసి, కెఓసి, ఎస్ అండ్ పీసీ ,ఏరియా హస్పిటల్, ఏరియా వర్క్ షాప్, ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లవద్ద పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని కార్మికులు ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సంబదిత అధికారులకు వినతీపత్రాలు అందజేశారు. ఏరియా వర్క్ షాప్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, జెకే ఓసి వైస్ ప్రెసిడెంట్ రాజారామ్ లు పాల్గొని ప్రసంగించారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో తిరిగి సాధించుకున్న మెడికల్ బోర్డు నిర్వహణను గత సంవత్సరం ఏసీబీ కేసు నమోదైందని సాకుగా చూపుతూ యజమాన్యం నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండించారు.సుమారు పది నెలలుగా అనారోగ్య కారణాలతో డ్యూటీలు చేయలేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను పిలవకపోవడం, పైగా వారిపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గుర్తింపు సంఘంగా ఈ సమస్యను ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు.ప్రస్తుతం మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లు ట్రైనింగ్‌కు సిద్ధంగా ఉన్నవారు సింగరేణి వ్యాప్తంగా సుమారు 300 మంది ఉన్నారని, వారి కుటుంబాలను ఆర్థికంగా మరియు మానసికంగా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోందని వారు తెలిపారు.ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడం, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం, కమిటీల పేరుతో కాలయాపన చేయడం జరుగుతోందని విమర్శించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త గనులు ప్రారంభం కాకపోవడం, పాత గనులు మూతపడటం, అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలు రాకపోవడం వల్ల సింగరేణి ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని పేర్కొన్నారు. ప్రారంభించాల్సిన బొగ్గు గనులను ప్రారంభించకుండా కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉందని సాకుతో యాజమాన్యం చేతులెత్తేయడం సమంజసం కాదని అన్నారు.అలాగే సింగరేణి వ్యాప్తంగా జెఎంఈటిలు గా పనిచేస్తున్న వారికి ఓవర్‌మెన్ ప్రమోషన్లు కల్పించాలని, ఎస్‌డిపీసీ, పిఓఏ, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్స్ తదితర విభాగాలలో ఖాళీలను అంతర్గత ఉద్యోగులతోనే భర్తీ చేయాలని, అన్ని క్యాడర్ స్కీములను సవరించాలని డిమాండ్ చేశారు. సాధారణ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు మరియు హైపవర్ కమిటీ నిర్ణయించిన జీతాలు అమలు చేయాలని కోరారు.సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా జరిగిన కుంభకోణాలు, అవినీతి టెండర్లు, ఉత్పత్తి అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 18న శ్రీరాంపూర్ ఏరియా నుండి ప్రారంభమయ్యే "సేవ్ సింగరేణి జాతా" ద్వారా అన్ని ఏరియాలలో కార్మికులను చైతన్యపరుస్తూ మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే జాతా ముగింపు సభను జయప్రదం చేయాలని వారు కోరారు. అదే విధంగా ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చెసారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బానొత్ బాలాజీ, ఫిట్ కార్యదర్శులు మాలోత్ హరీసింగ్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు,నూనె శ్రీనివాస్, వి జయరాజ్, రంజిత్ కుమార్ ,వెంకట్ రెడ్డి ,పి యుగేందర్,మంగపతి రావు, గుగ్గిల్ల శ్రీనివాస్, చంద్ర ప్రకాష్, చిక్కా శ్రీనివాస్, చాంద్ పాష, వీరస్వామి, రేవంత్,బొల్లెద్దుల శ్రీనివాస్, సర్వర్, విష్ణువర్ధన్, సిస్టర్ అనిత, సింధు, శ్వేతా, జరినా, పద్మ, స్వరూప, సోని తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కార్మికుల ఆదాయపు పన్నును యాజమాన్యమే రీయింబర్స్ చేయాలి
- హక్కుల సాధన కోసం ఏప్రిల్ సమ్మెను విజయవంతం చేయండి
- ఏఐటీయూసీ నేత వీరస్వామి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న మెడికల్ బోర్డు, సొంత ఇల్లు, ఐటీ రీయింబర్స్‌మెంట్ వంటి కీలక సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ నెలలో సమ్మెకు వెళ్తామని ఏఐటీయూసీ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి హెచ్చరించారు.వీకే వర్క్‌షాప్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన అనంతరం పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్మికులు రక్తాన్ని ధారపోసి సంస్థను లాభాల్లోకి తెస్తుంటే, యాజమాన్యం వారి సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నారు. జూలై 2025 నుండి పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డులను వెంటనే సమీక్షించి, వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల తరహాలోనే కార్మికుల పర్క్స్ పై పడే ఆదాయపు పన్నును సంస్థే రీయింబర్స్ చేయాలని, సొంత ఇంటి పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. పేరు మార్పులు, క్యాడర్ స్కీమ్ సవరణల వంటి సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 31 వరకు గోలేటి నుండి సత్తుపల్లి వరకు 'బస్ జాత' నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్ బేరర్లు సందెబోయిన శ్రీనివాస్, గుమ్మడి వీరయ్య, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, కమిటీ సభ్యులు గుమ్మడి మురళి, రాజ కుమారస్వామి, కరుణాకర్, అశోక్, కిరణ్ కుమార్, దుర్గాప్రసాద్, కల్యాణ్, పీఆర్సీ రెడ్డి, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడంలో విఫలం

-తక్షణమే హామీలు అమలు చేయాలని బిజెపి డిమాండ్

-తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన మండల బీజేపీ అధ్యక్షుడు భూక్యా రమేష్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జూలూరుపాడు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ డిమాండ్ చేసారు.మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో కార్యాలయ యుడిసి దేశ్ పాండే కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సూచనల మేరకు మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రైతు భరోసా,నిరుద్యోగ భృతి, వృద్ధులు, వికలాంగులకు, వితంతు మహిళకు పెన్షన్ లను ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని,నేటికీ హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.భూ భారతి ద్వారా భూ సమస్యలను పరిష్కారంలో కాంగ్రెస్ విఫలమైందని, ఫీజ్ రియంబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్,కళ్యాణ లక్ష్మీ ,మహాలక్ష్మి వంటి అమలు సాధ్యం కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందని రమేష్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రమేష్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, యువమోర్చ అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా చరణ్, పాతర్లపాటి నవీన్, కృష్ణంశెట్టి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో ఘనంగా ఇఫ్తార్ విందు.

-కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించడమే సింగరేణి ప్రత్యేకత

- డీజీఎం సూర్య నారాయణ,రాజేంద్ర ప్రసాద్.

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-విభిన్న మతాలు సంస్కృతులతోవిరాజిల్లుతున్న భారత దేశంలో ఒకరి పండుగలను మరోకరు పాలుపంచుకోవడం వల్ల మానవుల మధ్య సత్ సంబంధాలు ప్రేమానురాగాలు బలపడతాయని కార్పోరేట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సూర్య నారాయణ, సివిల్ ఇంజనీరింగ్ సూపర్ డెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కార్పోరేట్ సివిల్ డిపార్ట్మెంట్ కొత్తగూడెంలో గులాం రబ్బానీ అధ్యక్షతన జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడారు.రంజాన్ ఉపవాసాలు మన సమాజంలో మంచి మానత విలువలు పెంచి శాంతియుత సుహృద్భావనా పెంపోందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మానవులందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని చెప్పారు.మానవులంతా పరస్పరం సోదరులు అని అన్నారు. రంజాన్ మాసంలో అవతరించిన ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించాలని , ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని సమాజంలో ఆకలితో బాధపడే వారిని ఆదుకునే గుణాన్ని అలవర్చుకోడం కోసమే ఉపవాసాలు తప్పని సరి చేయబడ్డాయని అన్నారు.మత సహనానికి, మంచితనానికి కొత్తగూడెం పెట్టింది పేరని పేర్కొన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేవారిని దరి చేర్చ రాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఇ .క్రాంతి, జెటిఓ సాంబశివరావు, శ్రీనివాస్, కార్పోరేటర్ కె.శ్రీనివాస్ రమేష్ ఎఐటియుసి, సోమేష్, మదు ఐన్టీయుసి,సూర్య నారాయణ టిబిజికేయస్. రుక్మదర్, కిరణ్, నజముద్దీన్, యాసిన్,ఇనయతుల్లాహ యూసుఫ్, రెహ్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉద్రిక్తం చేస్తాం

- అన్ని డిపార్ట్మెంట్స్ లలో నల్ల బడ్జిలతో నిరసన
- మెమొరాండం అందచేసిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం కార్పొరేట్ ఏరియాలో అన్ని డిపార్ట్మెంట్స్ నందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి మెమొరాండం అందచేశారు. సింగరేణి యాజమాన్యం కొన్ని సమస్యల ను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించినప్పటికీ ఇంత వరకు వాటి అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఏఐటియుసి నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కనుక భవిష్యత్తు కార్యాచరణ వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఏఐటియుసి ఈ నెల 18 నుండి 30 వరకు గోలేటి టూ కొత్తగూడెం బస్ జాతా ప్రారంభం కానుందని,30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నాం అని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలతో పాటు ఏప్రిల్ లో జరగబోయే సమ్మె విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలని ఏఐటియుసి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో,బ్రాంచ్ కార్యదర్శి,రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి,రాము,పిట్ కార్యదర్శిలు నరేష్, సుధీర్, అనంతలక్ష్మి, సూర్యప్రభ, జీవి రమేష్, శ్యాం,శ్రీనివాస్ ,ఎఐటియుసి నాయకులు ప్రశాంత్, నాగయ్యా, సరిత, ప్రవీణ్, వేమనాచారి, లక్ష్మయ్యా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి
- ఏఐటీయూసీ నేతల డిమాండ్
- యాజమాన్యానికి వినతిపత్రం అందించిన నాయకులు.



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను తక్షణమే పెంచాలని,కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిని మానుకోవాలని,ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన సమ్మెకు విధించిన పెనాల్టీలను తక్షణమే రద్దు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఏఐటియుసి) ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి వేతనాలను పెంచకుండా గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను తీవ్ర మోసానికి గురి చేస్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలను పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కార విషయంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆనవాయితీగా చట్టబద్ధమైన సమ్మెలు,ధర్నాలు జరిగినప్పుడు పెనాల్టీలు విధించకుండా సర్క్యులర్ ను జారీ చేసే యాజమాన్యం ప్రస్తుతం సర్క్యులర్ ను జారీ చేయకుండా కాంట్రాక్టర్లపై పెనాల్టీలను విధించి కాంట్రాక్టు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెనాల్టీలు రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ సమస్యపై సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. జనవరి నుండి అమలు చేయవలసిన ఈఎస్ఐ అమలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి ఎస్వి రమణమూర్తి, సహాయ కార్యదర్శి ఎస్ రాము, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగయ్య, నాయకులు జె రమేష్, సారయ్య, మల్లయ్య, రాజేశ్వరరావు, చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, నరసింహ, వినోద, అనసూర్య, లక్ష్మి, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకటరత్నం, వెంకటస్వామి, యేసు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ప్రాంతాల్లో వెలుతురుండాలి

-సెంట్రల్ వర్క్ షాప్ జీఎం దామోదర్ రావు

-సబ్ స్టేషన్లో డిజిటల్ లైట్ ప్రారంభించిన జీఎం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలోని 132 కేవీ సబ్‌స్టేషన్ కార్పొరేట్ వద్ద నేమ్ బోర్డ్, యార్డ్ ప్రాంతం కాంతివంతంగా ఉండే విధంగా ఆధునిక లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన దానిని సెంట్రల్ వర్క్ షాప్ జనరల్ మేనేజర్ ఎన్ దామోదర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ వంటి కీలక స్థలాల్లో సముచితమైన వెలుతురు ఉండటం ద్వారా పనివారికి స్పష్టమైన వెలుతురు లభించి, ప్రమాదాలను నివారించడంలో ముఖ్య పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పనులు మరింత సమర్థవంతంగా చేయగలరని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ లైటింగ్ సిస్టమ్, ఎల్ఈడి నేమ్ బోర్డ్ సదుపాయం ద్వారా సేఫ్టీ ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. అలాగే, ఆధునిక ఎల్ఈడి లైటింగ్ వినియోగం ద్వారా విద్యుత్ వినియోగం తగ్గి, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సింగరేణి సంస్థలో సేఫ్టీ, ఆధునిక సాంకేతికతకు ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు132కేవీ ఇంచార్జి కే వేలాద్రి, యూనియన్ నాయకులు రమణమూర్తి, పీతాంబరం పాల్గొన్నారు.

# జివిఆర్ ఓసికి పంపిన కార్మికులను వెనక్కి తేవాలి

–ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి పరిధిలోని సత్తుపల్లి ఏరియాకు డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను తిరిగి కొత్తగూడెం ఏరియాలోని వికె సీఎం గండికి తీసుకురావాలని ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ కోరారు. మంగళవారం వికె సీఎం పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి పిట్ కమిటీ సభ్యులు తో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వికె సీఎం గని మేనేజర్ ఎస్ఎస్ ఆర్ మురళీను కలిసి కోరారు. అంతేగాక మ్యాన్పవర్, ఉత్పతి ఉత్పాదకత, ట్రాన్స్ఫర్ట్, డిప్యూటేషన్ మీద జె.వి.ఆర్.ఓ.సి.పి లో పనిచేస్తున్న అందరిని తీసుకు రావాలని కోరారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై చర్చించడం,వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరటం జరిగినది. ఈ సమస్యపై మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ,ఉన్నదికారులకు సమస్యలను తెలియజేసి పరిస్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఐఎన్టియుసి నాయకులుపోషం శ్రీనివాస్,భీముడు, కలవలాశ్రీనివాస్, సిహెచ్. రామారావు, దుర్గాసింగ్, లక్ష్మణ్ రాజు,రహీం, అక్బర్ పాషా, ఈశ్వర్, దిలీప్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జి సంజయ్ తది తరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నల్లబ్యాడ్జీలతో నిరసన

- సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- మిర్యాల రంగయ్య
- అధికారులకు వినతి పత్రం అందించిన గుర్తింపు సంఘం
- కార్యాచరణ వాల్ పోస్టర్ విడుదల

కొత్తగూడెం, సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపిచ్చినట్లు చెప్పారు. కొన్ని సమస్యలనువ యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించినప్పటికీ ఇంత వరకు వాటి అమలుకు సర్క్యులర్ జారీ చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రధానంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్ పై ఇన్కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. యాజమాన్యం సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. భవిష్యత్ కార్యచరణపై వాల్పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 18 నుండి 30 వరకు గోలేటి నుండి కొత్తగూడెం వరకు బస్ జాతా ప్రారంభం అవుతుందని, 30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను, ఏప్రిల్లో ' జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు. జరగబోయే ఆందోళన కార్యక్రమాల్లో కార్మికులు అంధిక సంఖ్యలో పాల్గొని సంస్థ మనుగడ కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఉపాధ్యక్షులు క్రిస్టాఫర్ సహాయ కార్యదర్శి రాము, పిట్ కార్యదర్శులు నరేష్, సుధీర్, అనంత లక్ష్మి, సూర్యప్రభ, జీవి రమేష్, శ్యాం, శ్రీనివాస్, నాయకులు ప్రశాంత్, నాగయ్య, సరిత, ప్రవీణ్, వేమనాచారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

